క్లుప్తంగా

ప్రత్యేక అలంకరణలో విజయగణపతి



శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో విజయగణపతి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

మిత్రులకు ఆర్థిక సాయం



సాయం అందిస్తున్న మిత్రులు

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళం ఎంహెచ్ స్కూల్ 1976 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మిత్రులు బరాటం విష్ణుమూర్తికి రూ.15వేలు, కె.వి.హరగోపాల్‌కు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. 1976 బ్యాచ్ మూలనిధి నుంచి రూ.15 వేలు, మరో మిత్రులు విజయభాస్కర్ రూ.10వేలుతో కలిపి ఈ మొత్తాన్ని హయాతినగరంలోని వారి ఇళ్లకు వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో ఫల్గుణరావు, గోపాల్‌రావు, కామేశ్వరరావు, శారద, శ్యామసుందర్, రమణమూర్తి, చరణ్, నాయుడు పాల్గొన్నారు.

వార్డు సభ్యుడికి సత్కారం



శ్రీనివాసరావును సత్కరిస్తున్న నాయకులు

జి.సిగడాం: మండలంలోని ధవళపేట పంచాయతీలో మూడో వార్డు సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కంచరాన శ్రీనివాసరావుకు మంగళవారం ఆనందపురం సచివాలయం కన్వీనర్ పేడాడ శ్రీరామమూర్తి, వైఎస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బూరాడ వెంకటరమణ, నాయకులు కంచరాన రమణారావు, బొడ్డేపల్లి ఉదయ్‌కుమార్, సూరన్నాయుడు, శ్యామలరావు, లక్ష్మణరావు సత్కరించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు.

రిమ్స్‌లో అవార్డుల ప్రదానం



రిమ్స్ సూపరింటెండెంట్ నుంచి అవార్డు అందుకుంటున్న ఎంఎల్‌టీ శ్రీనివాస్

శ్రీకాకుళం : రిమ్స్ ఆసుపత్రిలో సలహామండలి చైర్మన్ వరుదు విజయ్‌కుమార్ జెండాను ఆవిష్కరించగా సూపరింటెండెంట్ డాక్టర్ స్వామినాయుడు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ నాయక్, డాక్టర్ ఎల్.ప్రసన్నకుమార్‌లు మాట్లాడారు. ఉత్తమ సేవలందించిన డాక్టర్ శ్రావణి, బ్లడ్ బ్యాంకు ఇన్‌చార్జి డాక్టర్ ప్రసన్న, సిబ్బంది మధుశ్రీ, ఎస్.శ్రీనివాసరావు, సతీష్ కుమార్‌లకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

చిన్నారులకు పోటీలు

శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలోని కలెక్టర్ బంగ్లా ఎదురుగా ఉన్న చిల్డ్రన్స్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా చిన్నారులకు పలు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు నందికేశ్వరరావు, బీఎంఎస్. పట్నాయక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం పాతబస్టాండ్: కోర్టు వద్ద జెండా ఎగురవేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా



శ్రీకాకుళం పాతబస్టాండ్: కలెక్టరేట్ ఆవరణలో జెండా ఎగురవేస్తున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్



శ్రీకాకుళం క్రైమ్: మాట్లాడుతున్న ఎస్పీ రాధిక



అరసవల్లి: జెండా ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, సీఈవో వెంకట్రామన్



ఎచ్చెర్ల క్యాంపస్: అంబేడ్కర్ వర్సిటీలో జెండా వందనం చేస్తున్న వీసీ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు

మువ్వన్నెల రెపరెపలు

ఎందరో అమరవీరుల త్యాగ ఫలమే దేశానికి స్వాతంత్య్రమని, దానిని కాపాడుకుంటూ ఆస్వాదిద్దామని వక్తలు పిలుపునిచ్చారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం వాడవాడలా మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. కార్యాలయాలు, విద్యాసంస్థల వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వివిధ సంస్థల ప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. – సాక్షి నెట్‌వర్క్



రణస్థలం: పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



ఎచ్చెర్ల క్యాంపస్: ట్రిపుల్ ఐటీలో జెండా ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ పెద్దాడ జగదీశ్వరరావు



శ్రీకాకుళం రూరల్: ధర్మాన క్యాంప్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు



శ్రీకాకుళం రూరల్: నైరా పంచాయతీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్ అరవల రామ్‌ప్రతాప్



అరసవల్లి: జెండా ఆవిష్కరణ తర్వాత మాట్లాడుతున్న ఎస్‌ఈ దైవప్రసాద్



అరసవల్లి: ఆదిత్యా ఆర్చరీ అకాడమీలో జెండా ఆవిష్కరణ



గార: జిల్లాలో ఖైదీలకు మిఠాయిలు పంచిపెడుతున్న జైలు సూపరిండెంట్ నజీఖాన్



ప్రధాన తపాలాశాఖ కార్యాలయం వద్ద జాతీయజెండాకు వందనం చేస్తున్న తపాలాశాఖ ఉద్యోగులు



గార: తహశీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ గొండు రఘురామ్



రణస్థలం: ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పిన్నింటి రజిని



శ్రీకాకుళం పాతబస్టాండ్: జెండాను ఆవిష్కరిస్తున్న ఏసీ బీసీ న్యాయవాదుల అసోసియేషన్ నాయకులు



జి.సిగడాం: సీతంపేట యూపీ పాఠశాలలో విద్యార్థుల వేషధారణ



జి.సిగడాం: తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మీసాల సత్యవతి



శ్రీకాకుళం పాతబస్టాండ్: జాతీయ జెండాను ఎగురవేస్తున్న డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): సాయం అందిస్తున్న రిటైర్డ్ డీఐజీ, జిల్లా రిజిస్ట్రార్



శ్రీకాకుళం కల్చరల్: రెడ్‌క్రాస్‌లో జెండా ఆవిష్కరణ



శ్రీకాకుళం పీఎన్‌కాలనీ: జాతిపితకు నివాళులర్పిస్తున్న కమిషనర్ చల్లా ఓబులేసు



శ్రీకాకుళం పీఎన్‌కాలనీ: జెండా ఎగురవేస్తున్న వంశధార ఎస్‌ఈ దోల తిరుమలరావు



శ్రీకాకుళం పీఎన్‌కాలనీ: జెండా ఎగురవేస్తున్న పశుసంవర్థక శాఖ జేడీ కిషోర్



ఎచ్చెర్ల క్యాంపస్: మండల పరిషత్ కార్యాలయంలో స్వాతంత్య్ర వేడుకలు



రణస్థలం: వెంకటరావుపేట హైస్కూల్లో మొక్కలతో విద్యార్థులు



లావేరు: ఎంపీడీవో కార్యాలయం జెండాను ఎగురవేసిన ఎంపీపీ అమ్మాజమ్మ



శ్రీకాకుళం అర్బన్: ఆర్టీసీ కాంప్లెక్స్‌లో జెండా ఎగురవేస్తున్న డీపీటీవో విజయ్‌కుమార్



శ్రీకాకుళం అర్బన్: దండివీధిలోని డీసీసీబీ కార్యాలయంలో జాతీయజెండా ఎగురవేస్తున్న కరిమి రాజేశ్వరరావు



శ్రీకాకుళం అర్బన్: ఇందిరావిజ్ఞానభవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న సత్యవతి



శ్రీకాకుళం అర్బన్: జిల్లా గ్రంథాలయ కార్యాలయం వద్ద స్వాతంత్య్ర వేడుకల్లో చైర్మన్ సువ్వారి సువర్ణ

శ్రీకాకుళం: ఏపీఎన్‌ఎంహెచ్ పాఠశాలలో జెండాను ఆవిష్కరిస్తున్న పైడిశెట్టి జయంతి

శ్రీకాకుళం పీఎన్‌కాలనీ: ఎన్‌సీఎస్ స్కూల్‌లో జాతీయ పతాకావిష్కరణ

జీజేసీ కొయ్యాం కళాశాలలో జాతీయ పతాకావిష్కరణ

శ్రీకాకుళం న్యూకాలనీ: బీజేపీ కార్యాలయంలో త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం



భరతమాత వేషధారణలో ఓ చిన్నారి

శ్రీకాకుళం హయాతీనగరంలోని ఎంజేపీఏపీబీసీడబ్ల్యు రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో జెండాకు వందనం చేస్తున్న ప్రిన్సిపల్, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్, విద్యార్థులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నిరుపేదలకు వస్త్రదానం చేస్తున్న డాక్టర్ శ్రీనివాస పట్నాయక్

శర్వాణీ విద్యాలయంలో జెండా వందనం చేస్తున్న అంధవరపు సూరిబాబు

ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఆకట్టుకునే నృత్యాలను ప్రదర్శిస్తున్న చిన్నారులు

మాజీ సైనికోద్యోగులకు సన్మానం



జి.సిగడాం: ఆనందరావును సన్మానిస్తున్న నాయకులు, అధికారులు

ఎచ్చెర్ల క్యాంపస్: మండల స్థాయిలో మాజీ సైనికోద్యోగులకు మంగళవారం ఫరీదుపేటలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి ఆధ్వర్యంలో సన్మానించారు. విశ్రాంత ఆర్మీ ఉద్యోగుల సామాజిక భవనం నిర్మాణం కోసం ఫరీదుపేటలో 442–పి సర్వే నంబర్‌లో 3 సెంట్ల స్థలం కేటాయిస్తున్నట్లు చెప్పారు. అధికారులు త్వరలోనే పట్టా అందజేస్తారని తెలిపారు. పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.
– జి.సిగడాం: మండలంలోని దవళపేటకు మాజీ సైనికుడు బొడ్డేపల్లి ఆనందరావుకు ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు. 1971లో జరిగిన యుద్ధంలో అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ మీసాల సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, ఎంపీడీఓ నిశ్చల, ఎంఈఓలు అరసాడ రవి, ముళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఎచ్చెర్ల క్యాంపస్: సత్కారం పొందిన మాజీ సైనికోద్యోగులు

మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతులు



నగదు బహుమతులు అందజేస్తున్న దాతలు, అధికారులు, ప్రజాప్రతినిధులు

లావేరు: ప్రభుత్వ పాఠశాలల్లో 2022–23 విద్యా సంవత్సరంలో వెంకటాపురం హైస్కూల్‌లో పదో తరగతి చదివి 550 పైబడి మార్కులు సాధించిన ఎం.మాధురి, జి.పావని, కె.లహరిలకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కలవల రాజారావు రూ.3 వేలు, వెంకటాపురం గ్రామానికి చెందిన శంబాన రమేష్ రూ.3వేలు, టీచర్ ఎం.అనూరాధ రూ.1000 చొప్పున నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్.అరుణకుమారి, లావేరు పీఏసీఎస్ అధ్యక్షుడు భూరాడ చిన్నారావు, వెంకటాపురం సర్పంచ్ బొంతు అరుణ ఎల్లంనాయుడు, పీఎంసీ చైర్మన్ జి.సూర్యారావు, వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు, నాయకులు బొంతు ఎల్లంనాయుడు, మీసాల త్రినాథరావు, ఉపాధ్యాయులు కె.రాజారావు తదితరులు పాల్గొన్నారు.
– ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో మొదటి స్థానం సాధించిన బోర పూజితకు రూ.1000, రెండు, మూడు స్థానాలు సాధించిన సాధు పద్మ, సాధు చిరుతకు రూ. 500 చొప్పున నగదు బహుమతులను వైఎస్సార్ సీపీ నాయకుడు అల్లు తులసీరావు మంగళవారం అందజేశారు.